ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, డిసెంబర్ 29 : ఆర్యవైశ్యులు రాజకీయ, సామాజిక, సేవా రంగాల్లో సేవలు అందించడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు సామాజిక, సేవా రంగాల్లో స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ రాజకీయాల్లో రాణించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, మండల నూతన అధ్యక్షుడు బెలిదె నాగేశ్వర్, పట్టణ అధ్యక్షుడు డోగిపర్తి సంతోష్, నాయకులు బెజిగం సంతోష్, రేగూరి అమరేందర్, వాకిటి అనంతరెడ్డి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, నూతి రమేశ్, కొమ్మారెడ్డి నరేశ్‌రెడ్డి, నాగేశ్, అశోక్ పాల్గొన్నారు.

పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

బీబీనగర్, డిసెంబర్ 29 : మండలంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని బీబీనగర్, కొండమడుగు, చిన్నరావులపల్లి గ్రామాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం వల్ల నిజమైన పేదలకు న్యాయం జరుగదని, గ్రామ సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని కోరారు. బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఇంటి, ఆస్తి పన్ను చెల్లించినప్పటికీ ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికీ ఆఫ్‌లైన్‌లోనే కొనసాగించడం అనేక అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. వరంగల్ టు హైదరాబాద్ హైవేపై ప్రమాదాల నివారణకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు.

సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు సయ్యద్ ఉమర్, ఓవల్డాస్ సతీశ్, బాలబోయిన జంగయ్య, బండారు శ్రావణ్, మంద కిరణ్, మేకల బాబు, మాదారం శివకుమార్ పాల్గొన్నారు.

త్రిస్ట్ పథకాన్ని కొనసాగించాలి

● చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 29 : చేనేత సహకార సంఘాల్లోని అర్హులైన నేత కార్మికులందరికీ త్రిస్ట్ పథకాన్ని యాథావిధిగా కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి రాములు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత బీమాను వయో పరిమితి లేకుండా అందివ్వాలని, కార్మికులందరికీ నూలుపై 40శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి మగ్గాలు అందజేసి వర్క్‌షెడ్‌లను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు.

రంగు, రసాయనాలు వాడే కార్మికుల కోసం రూ.2లక్షల చేనేత ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మహేశ్వరం మురళి, గర్దాస్ లింగయ్య, శ్రీరాములు, నర్సింహ, కృష్ణమూర్తి, సత్యనారాయణ, దేవదాస్, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

'చేనేత రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాంతికుమార్

మోత్కూరు, డిసెంబర్ 29 : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ కోరారు. మోత్కూరులో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. వరంగల్, కరీంనగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కేంద్రాల్లో నేత కార్మికుల సమస్యలపై 15రోజులపాటు అధ్యయన యాత్ర నిర్వహించి ముఖ్యమంత్రి, చేనేత మంత్రికి సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, టీడీపీ ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంజయ్యకు విద్యానేస్తం అవార్డు

అంజయ్యకు అవార్డు అందజేస్తున్న సాహితీ వేదిక సభ్యులు

మోత్కూరు, డిసెంబర్ 29 : మండలంలోని బుజిలాపురం గ్రామ మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య విద్యానేస్తం అవార్డు అందుకున్నారు. ఆయన పదేండ్లుగా పదో తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, ఉపాధ్యాయులకు గురుపూజోత్సవాలు, బాలల దినోత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సహకారానికి ఈ అవార్డు దక్కింది. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం పుడమి సాహితీ వేదిక అధ్వర్యంలో నిర్వహించిన ఆరో వార్షికోత్సవంలో అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న అంజయ్యను ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, మండలాధ్యక్షుడు సత్యనాథ్, కార్యదర్శి మెట్టు మంగేశ్, ప్రజాభారతి అధ్యక్ష, కార్యదర్శులు దేవినేని అరవిందనాయుడు, గుమ్మడవెల్లి వెంకన్న, ఉప్పలయ్య, ఎస్ఎన్ చారి, సుబ్రమణ్యశర్మ అభినందించారు.

ఆలేటి మల్లేశానికి నివాళి

ఆలేరు టౌన్, డిసెంబర్ 29 : పట్టణానికి చెందిన ఆలేటి మల్లేశం 3వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లేశం రజక వృతి రక్షణ కోసం ఎనలేని పోరాటం చేశారన్నారు కార్యక్రమంలో ఆలేటి సంతోష్, అజయ్, పెద్ద నరసింహ, బాలకిషన్, మైసయ్య, సంతోష, రవి, ఎలేందర్, పాండు, గణేశ్, శ్రీకాంత్, యాకన్న, వెంకటేశ్, సాయిలు, రాజు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకోం

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 29 : బీసీల రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్గిగుండంగా మారుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిగూడెంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడులో రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి బీసీలకు 69శాతం రిజర్వేషన్లు కల్పించారు. మన రాష్ట్రంలో కూడా అలాగే చేర్చి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వార్డు సభ్యుడి నుంచి ముఖ్యమంత్రి దాకా, గుడి, బడి చైర్మన్లను కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించారని అన్నారు. బీసీలు కనీసం ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు కాకూడదా? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షా 20వేల కుటుంబాలు ఉంటే.. లక్షా అరు వేల కుటుంబాలను సర్వే చేసి పూర్తయిందని చెప్పడం సిగ్గు చేటన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పిడికెడు శాతం ఉన్నవారికి పదవులు ఇచ్చి 60శాతం ఉన్న బీసీలను అణగదొక్కాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గుండె వెంకటేశం, మల్లేశం, వీరమళ్ల స్వామి, నర్రి నర్సింహ, మర్రి ఎట్టయ్య, లింగస్వామి, మహేందర్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● చౌటుప్పల్ సొసైటీ చైర్మన్ దామోదర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్ 29 : పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో సొసైటీ ఆదాయ, వ్యయాలు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను చదివి వినిపించారు. సంఘం గోదాంపైన సొంత నిధులతో రైతు సమావేశ మందిరం, సంఘం కార్యాలయం నిర్మించాలని తీర్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సంఘం ద్వారా 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1,486 మంది రైతుల నుంచి 1.37లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అన్ని రకాల రసాయన ఎరువులను అందుబాటులో ఉంచామని చెప్పారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ, దుర్క కృష్ణ, పబ్బతి వెంకటేశం గౌడ్, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సూర్య, బాలరాజు, కార్యదర్శి వై.రమేశ్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర

● సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్

కూనూరులో సీపీఐ జెండాను ఎగురవేస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 29 : త్యాగాల చరిత్రకు ఆనవాళ్లు కమ్యూనిస్టు పార్టీదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్ అన్నారు. సీపీఐ 100 వసంతాల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కూనూరు గ్రామంలో ఆదివారం ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి, 4500 మంది అమరులై హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. దేశ స్వాతంత్ర్యం, కార్మికుల హక్కుల కోసం, వెట్టిచాకిరి, ఫ్యూడల్ ప్రభువుల నుంచి విముక్తికి తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో వేలాది మంది అమరులయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొట్టమొదటగా అంగీకారం తెలిపి రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ సీపీఐ అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి రాములు, గ్రామ నాయకులు వడి శ్రీను, పాశం రాములు, మరిపెల్లి మల్లేశ్ పాల్గొన్నారు.

జిల్లా ఉద్యమ, నిరుద్యోగుల కళాకారుల కమిటీ ఎన్నిక

జిల్లా ఉద్యమ, నిరుద్యోగ కళాకారుల నూతన కమిటీ

భువనగిరి అర్బన్, డిసెంబర్ 29 : జిల్లా ఉద్యమ, నిరుద్యోగ కళాకారుల కమిటీని పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీసాల గణేశ్, ఉపాధ్యక్షుడిగా వేముల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి కుమార్, సంయుక్త కార్యదర్శిగా బంటు తిరుమలేశ్, కోశాధికారిగా పిట్టల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా సురుపంగ గణేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా పోలెపల్లి నర్సింహ, సహాయ కార్యదర్శిగా మార్గం సత్తయ్య, సాంస్కృతిక కన్వీనర్‌గా జేరిపోతుల కరుణాకర్, కమిటీ సభ్యులుగా పాండాల ప్రవీణ్, కానుకుంట్ల పుష్ప, కోటోజు బాలమణి ఎన్నికయ్యారు. సమావేశంలో బట్టు రామచంద్రయ్య, సోమ జాన్‌రెడ్డి, కూరెళ్ల మహేశ్, దేవేందర్, సతీశ్, మధు, వెంకటేశం, శ్రీనివాస్, లింగస్వామి, నరేశ్, కళాకారులు పాల్గొన్నారు.

ఊరూరా ఆరోగ్య మేళా

బొమ్మలరామారం : మేడిపల్లిలో గ్రామస్తులకు పోషకాహారం గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులు

బీబీనగర్, డిసెంబర్ 29 : ఇంటింటా ఆరోగ్యం.. దేశానికి సౌభాగ్యం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగినేనిపల్లి, కొండమడుగు, మైలారం, మేడిపల్లి గ్రామాల్లో ఆదివారం ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రాజెక్టుల ద్వారా ఆర్గానిక్ వ్యవసాయం, నీటితో కరెంట్ ఉత్పాదన, వివిధ చెట్ల ఆకులతో వ్యాధుల నివారణ, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో గ్రామస్తులకు వివరించారు. మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హైస్కూల్‌లో ఆరోగ్య మేళా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీఎస్‌కే రాజు, హెచ్ఎం భవానీ, ఉపాధ్యాయులు సునీల్, సుధాకర్, బాబుఖాన్, మోహన్‌దాస్, శేఖర్‌రెడ్డి, అరవింద్, స్వప్న, రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లి గ్రామంలో కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఆరోగ్యమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరైన ఆరోగ్యం పొందడానికి తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి చార్ట్‌ల సహాయంతో గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి గోవిందుగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

భూదాన్ పోచంపల్లి, ఆదివారం 29 : మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ సంతాప కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆయన ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నరేశ్, జంగయ్య, బాలస్వామి, హరికృష్ణ, శంకర్, రాజు, శేఖర్, పరమేశ్, వెంకటేశ్, ముత్తమ్మ, లక్ష్మమ్మ, బుచ్చమ్మ, శారద, నాగమ్మ, లలిత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భువనగిరి అర్బన్, డిసెంబర్ 29 : పట్టణంలోని సాయి కన్వెన్షన్, హౌజింగ్‌బోర్డు కాలనీ, వైఎస్ఆర్ గార్డెన్ వెనుకభాగం, హైదరాబాద్ చౌరస్తా, జలీల్‌పురతోపాటు పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సాయి కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా బొమ్మాయిపల్లి చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు గల ఎల్‌టీ లైన్లను కొత్త లైన్ పైకి షిఫ్టింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘాట్ రోడ్డులో బస్సును ఢీకొట్టిన కారు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 29 : యాదగిరిగుట్ట కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సును కారు ఢీ కొట్టింది. ఆదివారం స్వామివారి దర్శనానికి హైదరాబాద్‌కు చెందిన భార్యాభర్తలు కారులో కొండపైకి వెళ్లారు. కొండపైన భక్తులను దించి కిందికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఘాట్ రోడ్డు మధ్యలో ఎదురుపడగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు ముందు భాగం ధ్వంసమైంది. ఘాట్ రోడ్డు మార్గంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. స్వామివారి కొండపైకి వెళ్లేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంట్రీ పై ఓవర్, దిగేందుకు ఎగ్జిట్ పై ఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో ఎగ్జిట్ పై ఓవర్ అందుబాటులోకి రావడం, ఒకటే మార్గం గుండా కొండపైకి వెళ్లడం, తిరిగి రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు భక్తులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎంట్రీ పై ఓవర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

మార్కండేయ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా బాలరాజు

రాజాపేట, డిసెంబర్ 29 : మండలంలోని రఘునాథపురంలో మార్కండేయ పద్మశాలీ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బింగి బాలరాజు, ఉపాధ్యక్షులుగా ఆడెపు సత్యనారాయణ, బింగి నగేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పద్మశాలీ సంఘం అధ్యక్షడిగా అవకాశం కల్పించిన కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిరసన దీక్షలను జయప్రదం చేయాలి : సీపీఎం

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 29 : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ వద్ద జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని సోమ, మంగళవారాల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన దీక్షలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య కోరారు. మండలంలోని రామకృష్ణాపురంలో ఆదివారం నిరసన దీక్షల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు సిలువేరి ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చౌటుప్పల్ రూరల్, డిసెంబర్ 29 : మండలంలోని పంతంగి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మధుకృష్ణ, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడారు. రాజు, మహేశ్, అలివేలు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పంతంగి గ్రామంలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వ్యవసాయ పనుల్లో ఎమ్మెల్యే సామేల్

పొలం పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, డిసెంబర్ 29 : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం తన స్వగ్రామం ధర్మారంలో వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు. నారు కట్టలను కూలీలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఏ స్థాయిలో ఉన్నా వ్యవసాయం చేయడం మరిచిపోనన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మర్యాల విద్యార్థులు

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మర్యాల స్కూల్ విద్యార్థులు

బొమ్మలరామారం, డిసెంబర్ 29 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్, ఖోఖో పోటీలకు మర్యాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 16నుంచి 21వరకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థులు హరిష్మా, అక్షయ, సంధ్య, నిహారిక, ప్రవళిక, చరణ్, నరేశ్, దీపక్ ఆల్ చాంపియన్ షిప్ సాధించారు. వీరు ఈ నెల 31నుంచి జనవరి 2వరకు వరంగల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖోఖో, అథ్లెట్లిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నిర్మలజ్యోతి ఆదివారం తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కబడ్డీ రాష్ట్రస్థాయి ప్రీ క్వార్టర్‌కు జిల్లా బాలుర జట్టు

గెలుపొందిన కబడ్డీ జట్టును అభినందిస్తున్న పీడీ నాగయ్య

ఆలేరు టౌన్, డిసెంబర్ 29 : జనగామ జిల్లాలో నిర్వహిస్తున్న 50వ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సోమవారం యాదాద్రి జిల్లా జట్టు జగిత్యాలపై 44-23, రంగారెడ్డి జిల్లాపై 34-26 పాయింట్లతో గెలిచి ప్రీ క్వార్టర్‌కు చేరింది. ఈ సందర్భంగా కోచ్ పూల చంద్రకుమార్, మేనేజర్ యాట సందీప్, క్రీడాకారులను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, ఉపాధ్యక్షుడు మహేందర్‌యాదవ్, కోశాధికారి కుమార్, సహాయ కార్యదర్శులు సిద్ధులు, విజయ్‌కుమార్, నరేశ్, అర్చన, సురేందర్ అభినందించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : బీఆర్ఎస్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి మహేందర్

ఆలేరు రూరల్, డిసెంబర్ 29 : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి కంతి మహేందర్ అన్నారు. మండలంలోని శారాజీపేటలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య, నాయకులు మొరిగాడి అశోక్ పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానంతో పెరుగనున్న డ్రాపవుట్ : ఎస్ఎఫ్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్

చౌటుప్పల్ రూరల్, డిసెంబర్ 29 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో డిటెన్షన్ విధానం అమలు చేయాలనే నిర్ణయం వల్ల డ్రాపవుట్ విద్యార్థుల సంఖ్య పెరుగనుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అన్నారు. మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానంతో బాల కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ, నాయకులు చీమకండ్ల కిశోర్, రాజు, చింతల మణికంఠ, బూరుగు కృష్ణారెడ్డి, చింతల సుదర్శన్, పల్లె మధు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ర్యాలీ

చౌటుప్పల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

చౌటుప్పల్, డిసెంబర్ 29 : మున్సిపాలిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం